## జాతీయస్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు మార్చి 28 ప్రభాతవార్త

స్థానిక హెచ్పి మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయి కరాటే కుంఫు పోటీలలో ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు పీలేరులోని కె.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన ఆలిండియా జీత్ కునేడో కుంఫు కరాటే ఓపన్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభతో 35 పథకాలు సాధించారు బంగారు పథకాలు కాగా 10 సిల్వర్ 5 బ్రాంజ్ ఉన్నాయి. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులలో దాదరి, యోగిత, సంతోష్, రోష్ణ, సాన్వి ఆరాధ్య, శివ దర్శన్, ఇలాహిన్, తౌశిక్, లేచి నందన్, అబ్దుల్ జావేద్, తాసిన్, గులాం, జునైదు, జహీర్, జుబేదా, భావన, ఆలీషా భావన, లక్ష్మీ పూజన్, శ్వేత లు ఉన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో భానుచందర్ దాము మాస్టర్ హబీబ్ ఇస్మాయిల్ అకాడమీ మాస్టర్ సోహెల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.




వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 29 మార్చి 2026



## వ్యతిరేక దిశలో ప్రయాణించి ప్రమాద బారిన పడకండి.

మైదుకూరు, మార్చి 28, ప్రభాతవార్త:

పట్టణ నేషనల్ హైవేలో వ్యతిరేక దిశలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతుండడంతో అలాంటి ప్రమాదాల నివారణలో భాగంగా హైవే పై సూచిక బోర్డులు ఏర్పాటు చేసే విధంగా తయారు చేయించారు. అర్బన్ సిఐ మాట్లాడుతూ ప్రయాణికులు వ్యతిరేక దిశలో ప్రయాణించి ప్రమాదాలకు గురి కాకుండా వాహనదారులు ప్రతి ఒక్కరూ భాధ్యత గా హైవే పై అన్ని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీసులు పాల్గొన్నారు.




# సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు

### జిల్లా యంత్రాంగం, టీడీపీ అధికార బృందం సంయుక్త సమీక్ష






పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, ఒంటిమిట్ట సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, సమావేశంలో టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కడప ఎస్పీ విశ్వనాథ్, జెసి నిధిమీనా

రాజంపేట,మార్చి 28 ప్రభాతవార్త

ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం, టీడీపీ అధికార బృందం ప్రకటించింది. ఉండు యంత్రాంగాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా శనివారం సమావేశమై సమీక్ష నిర్వహించారు.భక్తులకుసౌకర్యవంతంగా విస్తృత ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు.కల్యాణోత్సవం సందర్భం గా ప్రతి గ్యాలరీలో ఇంచార్జి అధికారుల నియామకం చేపడతామన్నారు. సీఎం పర్యటన నేపథ్యంల్లోకట్టు దిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తున్నామనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 01 న రాముల వారి కళ్యాణోత్సవం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్పిస్తారని వెల్లడించారు. కళ్యాణోత్సవం ప్రత్యక్షంగా తిలకించేందుకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్ల నిర్వహణపై ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి అదనపు ఈఓ సి హెచ్ వెంకయ్య చౌదరి,టిటిడి జె ఈ ఓ వి.వీర బ్రహ్మంతో కలసి సంబంధిత టి టి డి జిల్లా అధికారులతో చర్చించారు. గ్యాలరీల కు టిటిడి తరపున శ్రీ వారి సేవకులు మరియు జిల్లా యంత్రాంగం తరుపున ఇంచార్జి అధికారుల నియామకం, ప్రసాదాలు,మజ్జిగ పంపిణీ.. ఈ సిబ్బంది కి 30 వ తేదీ జిల్లా కలెక్టరేట్ నందు శిక్షణా అనంతరం 31 న మాక్ డ్రిల్ నిర్వహణ కు చర్యలు తీసుకుంటూ పోలీసు, ఫైర్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.అన్ని శాఖలు సమిష్టి గా పనిచేసి విజయ వంతం చేయాలనీ పిలుపునిచ్చారు.కమాండ్ కంట్రోల్ సిస్టమ్ సమర్థ వంతంగా పనిచేయడం వలన కార్యక్రమము ను విజయ వంతం చేయగలమని టిటిడి అదనపు ఈఓ సి హెచ్ వెంకయ్య చౌదరి స్పష్టం చేశారు.రాముల వారి కళ్యాణం నకు టిటిడి తరఫున చేసిన ఏర్పాట్లను టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం వివరించారు.ట్రాఫిక్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భక్తుల రద్దీ నిర్వహణ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.వేసవిని దృష్టి లో త్రాగునీరు పంపిణీ, మెడికల్ సదుపాయాలు భక్తులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ,పక్కా గా పారిశుద్ధ్య నిర్వహణ, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు,అంబులెన్స్ వాహనం ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, బ్యారికేడింగ్, హెలిప్యాడ్, కడప టౌన్ నుండి,రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు విస్తృత ప్రచారం,పాసులు పంపిణీ,అన్న ప్రసాదం పంపిణీ, మీడియా కవరేజ్ నిమిత్తం లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు,టి టి డి అన్నదానం గ్యాలరీలలో ప్రసాదం పంపిణీ,నిరంతర విద్యుత్తుసరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర అంశాలపై ఇప్పటి వరకు చేసిన శాఖల వారీగా పనులపై సమీక్ష వేశారు. ఈ కార్యక్రమంలో కడప జాయింట్ కలెక్టర్ నిధి మీద,కడప ఆర్ డి ఓ మురళీ, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ,టిటిడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫలించిన జగన్మోహన్ రాజు కృషి

**రాజంపేట నియోజకవర్గం త్రాగునీటి సమస్యరిష్కారానికి రూ 33.24 నిధులు**

**వీరబల్లె మండలానికి 26 కోట్లు**

**ఒంటిమిట్ట సిపిడబ్ల్యూ స్కీముకు 2.50 కోట్లు**



రాజంపేట, మార్చి 28 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు కృషికి ఫలితం దక్కింది. నియోజకవర్గానికి 33.24 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీరబల్లి మండలానికి శ్రీరామ నవమి కానుకగా శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యధికంగా రూ .26 కోట్లు నిధులు విడుదల చేశారు.కరువు మండలంలో నెరవేరబోతున్న కల, తీరబోతున్న దాహార్తి,కేంద్ర ప్రభుత్వ సహకారంతో జల్ జీవన్ మిషన్ ద్వారా సాకారం వీరబల్లి టౌన్ కే ఒక కోటి 69 లక్షలు నిధులు కేటాయింపు జరిగింది. రోళ్ళమడుగు నీటి పథకం ఆసరా ఉన్న ఒకటి, రెండు గ్రామాలు మినహా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు జె జె ఎం లో ప్రాధాన్యత ఇచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న ఒంటిమిట్ట సిపిడబ్ల్యూఎస్ స్కీంకు 2.50 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ముకుందాశ్రమం నీటి పథకానికి 41.45 లక్షలు, కొత్త మాధవరం దానికి23.88 లక్షలు మంజూరు అయ్యాయి. సిద్ధవటం మండలంలో ఉప్పర పల్లెకు 22.20 లక్షలు, భాకరాపేట మంచినీటి పథకానికి 58.6 లక్షలు, మహబూబ్ నగర్ నీటి పథకానికి 27.29 లక్షలు మంజూరయ్యాయి.రాజంపేట మండలంలో ఉట్కూరు గ్రామపంచాయతీ పరిధిలో1.55 కోట్ల నిధులు నీటి సమస్య పరిష్కారానికి మంజూరయ్యాయి. అలాగే శేషమాంబపురంకు 25 లక్షలు, ఎన్టీఆర్ కాలనీకి 26.10 లక్షలు, దిగువ బసినాయుడు పల్లికు 6. 50 లక్షలు, సుండువారిపల్లెకు 25.50 లక్షలు, మందరం ఎస్టీ కాలనీకి 25. 50 లక్షలు,గుండ్లూరు గ్రామపంచాయతీ స్కీంకు 38.80 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. అదేవిధంగా నందలూరు మండలంలో చాపలవారిపల్లెకు 31 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన నిధులను నియోజవర్గంలో ఆయా గ్రామాలలో పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జగన్మోహన్రాజు అధికారులను ఆదేశించారు.

## పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ ధ్యేయం





కడప, మార్చి 28 :

పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా లక్షలాది మంది పేదలకు హౌసింగ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లబ్ది చేకూర్చుతోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం ఉదయం కడప నగర పరిధిలోని లక్ష్మీ నగర్లో నిర్మాణాలు పూర్తయి గృహ ప్రవేశాలను సిద్ధంగా టిడ్కో బహుళ అంతస్థుల భవన సముదాయాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అన్ని రకాల.మోలిక సదుపాయాలు, హంగులతో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు త్వరలో పంపిణీ చేసి.. గృహ ప్రవేశాలు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న టిడ్కో హౌసింగ్ భవన సముదాయాలను కూడా ప్రారంభించేందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల లేని పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు, లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని ఫేస్ 1 లో భాగంగా లక్ష్మి నగర్ లో 300 చదరపు అడుగుల కేటగిరీలో 15 బ్లాకుల్లో 480 యూనిట్లు, 365 చదరపు అడుగుల కేటగిరీలో 4 బ్లాకులలో 128 యూనిట్లు, 430 చదరపు అడుగుల కేటగిరీలో 12 బ్లాకులల్లో 384 యూనిట్లు కలిపి.. మొత్తం అన్ని కేటగిరీలలో 31 బ్లాకులలో 992 యూనిట్లు నిర్మాణాలు, అన్ని రకాల మోలిక సదుపాయాల కల్పనతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

### మంచినీటి పథకం ట్యాంకు పరిశీలన

అంతకు ముందు నగర పరిధిలోని అలంఖాన్‌పల్లెలోని మంచినీటి పథకంకు సంబంధించి నగరానికి నీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఇది వరకు కడప నగరానికి రోజు మార్చి రోజు తాగునీటిని సరఫరా చేయడం జరిగేది. నగరవాసులు మంచి నీటి అవసరాల దృష్ట్యా ప్రస్తుతం ప్రతి రోజు మున్సిపల్ వాటర్ సరఫ చేయడం జరుగుతోంది. అందులో భాగంగా అలంఖాన్ పల్లెలోని మంచినీటి పథకం ద్వారా పరిసర ప్రాంతాల్లోని సాటిలైట్ సిటీ, మూడు డివిజన్లకు నీటి సరఫరా నిర్వహణను జిల్లా కలెక్టర్ పరిశీలించి.. నగర కమిషనర్ కు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, కెఎంసి ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, టిడ్కో ఈఈ బలరామయ్య, కడప తహసీల్దార్ మహబూబ్ చాంద్ హౌసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

### తీవ్ర వ్యాధితో

## బాధపడుతున్న బాలుడు...

**దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకోలు....**

**సుమారు 30 లక్షల మేర అవుతుందన్న వైద్యులు...**

ముద్దనూరు, మార్చి 28, ప్రభాతవార్త:



ముక్కు పచ్చలారని 11 నెలల శ్రీ విష్ణు ను తల్లి కడుపులో ఉండగానే విధిరాతతో తీవ్రమైన (లాడ్ జెనెటిక్) లోపంతో తల్లి గర్భం నుంచే వ్యాధి సోకడంతో పుట్టకతోనే పసి బాలుడిని విధి వక్రీకరించింది. ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, ఓబిగాళ్ళ సాయికుమార్ ఇరువురికి జన్మించిన శ్రీ విష్ణు కు పుట్టకతోనే అరుదైన వ్యాధితో జన్మించడంతో 11 నెలల పాటు వైద్యశాలలోనే చికిత్సలు అందిస్తూ, వైద్యుల సూచనలతో బెంగళూరు పట్టణంలోని మణిపాల్ వైద్యశాల వైద్యులు ఈ వ్యాధిని కనుగొని, ఈ వ్యాధికి బాబు వయసుకు సంవత్సరంలోపు శస్త్ర చికిత్స అందిస్తే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులకు తమ బిడ్డ బ్రతుకుతాడనే ఆశ వచ్చేలోపే వైద్యులు చికిత్సకు సుమారు 30 లక్షల పైనే ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో తల్లిదండ్రులు ఇరువురు రోజువారి కూలి పనులు చేసుకునే జీవనం సాగిస్తూ ఇప్పటికే వారి దగ్గర ఉన్న డబ్బు, బంగారం నగలు వంటి వాటిని అమ్మి వారి శక్తి మించి 11 నెలల పిల్లవాడికి ఖర్చు చేశామని ఇప్పుడు అంత డబ్బు మా దగ్గర లేదని దిగులు చెందారు. పత్రికలు మీడియా సోషల్ మీడియా ద్వారా దాతల సహాయంతో పిల్లవాడిని బ్రతికించుకోవాలనే చిన్ని ఆశతో దాతలను సహాయం కోరుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీ విష్ణు తండ్రి ఓబీగాళ్ళ సాయికుమార్,7207217664, ఫోన్ పే నెంబర్ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని వేడుకున్నారు.

## వృథా వద్దు - సద్వినియోగమే ముద్దు




బద్వేలు, మార్చి 28, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం"స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం భాగంగా మూలాల విభజన మరియు జీరో వ్యస్ట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు డి. మేరీ స్వర్ణలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ"వృథా అనేది వద్దు - సద్వినియోగమే ముద్దు" అనే సందేశాన్ని ఇచ్చారు. ప్రకృతి నుంచి మనకు లభిస్తున్న వనరులను సమర్థవంతంగా వినియోగించి, ఒకసారి ఉపయోగించిన తర్వాత వ్యర్థాలను తిరిగి ఉపయోగించే మార్గాలను అన్వేషించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరుల కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అలాగే డి. మేరీ స్వర్ణలత మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

రాజంపేట, మార్చి 28 ప్రభాతవార్త

రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తి మెడమల్లి బాలాజీని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కలిసారు.రాజంపేట లోని న్యాయమూర్తి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిపుష్ప గుచ్చం అందజేశారు. ఇరువురు కొద్దిసేపు చర్చించారు. అలాగే రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన కూడా హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### అనుమానాస్పద రీతిలో

## దర్జీ మృతి

పులివెందుల ,మార్చి 28 , ప్రభాతవార్త :

పులివెందుల పట్టణ పరిధిలో శనివారం రింగ్ రోడ్డు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కడపలోని భవాని పేటకు చెందిన ఆయూరు ఆంజనేయులు (52) అనే దర్జీ అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన పులివెందులలో జరిగింది. వివరాల్లోకి వెళితే పట్టణంలో నిరంగనాయక స్వామి ఆలయం నుండి పార్నపల్లికి వెళ్లే రింగ్ రోడ్డు పక్కన ఉన్న బీడు భూముల్లో ఒక వ్యక్తి మృతి చెంది పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సదరు వ్యక్తి మరణానికి గల కారణాలు ప్రస్తుతం మిస్టరీగా మారాయి. దీనిపై ప్రధానంగా మూడు కోణాల్లో అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.కడపకి చెందిన దర్జీ పులివెందులకు ఎందుకు వచ్చాడు ? ప్రస్తుతం భానుడి భగభగలకు వడదెబ్బ తగిలి మరణించి ఉంటాడ,అతిగా మద్యం సేవించడం వల్ల ప్రాణాలు కోల్పోయాడ,ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేశారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



వేణు గానాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి 4వ పేజీలో

# జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు బాటలు వేయాలి

కడప, మార్చి 28 ప్రభాతవార్త :

ప్రజాప్రతినిధులు, అధికారులు అంకిత భావంతో అడుగులేసి .. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని.. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ రాం గోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. ముఖ్య అతిధులుగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, ఉమ్మడి జిల్లాల జెడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది వేసవి, ఖరీఫ్ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, తాగునీటి అవసరాలకు సరిపడా నీరు రిజర్వాయర్లలో అందుబాటులో ఉందన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతృప్తి కరం గా ఉన్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా అధికంగా పంటల విస్తీర్ణాన్ని పెంచేంసీదుకు అన్ని రకాల పంటలకు ఎకరాకు 3040 వేల రూపాయల వరకు సబ్సిడీతో సూక్ష్మ సేద్య పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు.ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించే విధంగా.. జిల్లాలోని పీఆర్, ఎన్ఆర్ఈజీస్ ద్వారా పనులను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అతి త్వరలోనే అన్ని రహదారులు కూడా నిర్వహణలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు సంబంధించి ఎక్కడా కూడా ఈ అంశంలో కూడా ఎలాంటి టెండర్లు, పనులు, నిధులు పెండింగ్ లేకుండా సంపూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల భూముల ఆక్రమణ, విద్యుత్ మోటార్లు, సంబందిత సామగ్రి దొంగతనం, విద్యుత్ పంపిణీ లో రైతులకు ఇబ్బందులు ఎదురవ్వడం వంటి సమస్యలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందన్నారు. మనకు అందుబాటులో ఉన్న వనరుల దృష్ట్యా ఉద్యాన పంటల సాగుకు విశిష్టమైన అనుకూలతలు జిల్లాలో ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక ఆదాయాన్ని, అర్థిక ఎదుగుదలను అందించే ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రైతుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఒకే పంట కాకుండా బహుళ పంటలను సాగులోకి తేవడం ద్వారా నష్టాలను అరికట్టవచ్చన్నారు. రైతులు అధిక లాభాపేక్షతో అధిక ఎరువులను వాడకుండా, వ్యవసాయ, ఉద్యాన అధికారుల సూచనల మేరకు అవసరమైన మోతాదులోనే ఎరువులను వాడాలని, ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మోలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను, గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కూడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు. చాలా మంది అర్హులైన కుటుంబాలకు కూడా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం అందడం లేదని, అలాగే గురుకుల విద్యాలయాల్లో పని చేసే శానిటరీ వర్కర్లకు, పాఠశాలల్లో వంట చేసే వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. వారికి లబ్ది చేకూర్చలేక పోతే శానిటేషన్ నిర్వహణ ఇబ్బంది కరంగా మారుతుందని అలాంటి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు.జిల్లాలో పలు శాఖలలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కల్పించే కారుణ్య నియామకాలను చేపట్టడంలో అలసత్వం వహిస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.



## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రపై అవగాహన

బద్వేలు అర్బన్, మార్చి 28 , ప్రభాతవార్త
బద్వేల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని "జీరో వేస్ట్ ఇన్సిట్యూషన్స్" థీమ్‌తో భాగంగా శనివారం శ్రీ రావుపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, విద్యాసంస్థలు తమ ప్రాంగణాల్లోని వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా యన్ సీ సీ, విద్యార్థులు చురుకుగా పాల్గొని అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్.వి. సాయి కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాల కోసమే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

### మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ నాలిశెట్టి సుప్రజ



బద్వేలు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త
దేశ ప్రజలపై పెట్రోల్, డీజిల్ ధరల భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు నిర్ణయం ప్రజాహిత దృష్టితో తీసుకున్నదని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలిశెట్టి సుప్రజ తెలిపారు. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరుగుతున్న పరిస్థితుల్లో, ఆ ప్రభావం దేశ ప్రజలపై పడకుండా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న వేళ, భారతదేశ ప్రజలు, రైతాంగంపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం కొనసాగుతున్నవేళ, భారత దేశ ప్రజల పై ఎటువంటి భారం పడకుండా నిరంతరం దేశ ప్రయోజనాలే అజెండాగా పనిచేస్తున్న ప్రధాని మోడీ దూరదృష్టి, నాయకత్వ పటిమ దేశ ప్రజలకు, రైతాంగానికి శ్రీ రామ రక్ష అన్నారు.

## గంగా ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న తూగుట్ల మధు సూదన్ రెడ్డి

పులివెందుల, మార్చి 28 , ప్రభాత వార్త :
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కూలీ కుటుంబానికి అండగా టీడీపీ నాయకుడు అండగా నిలిచిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. పట్టణంలోని సీఎస్‌పురంలో నివాసం ఉంటున్న గంగా ప్రసాద్ కుటుంబానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. శనివారం ఆయన గంగా ప్రసాద్ భార్య మమతకు రూ.20 వేల నగదును అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మూడు రోజుల క్రితం శిల్పారామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగా ప్రసాద్ మృతి చెందడం బాధాకరమన్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న గంగా ప్రసాద్ మరణంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ఈ విషయాన్ని కొంతమంది తన దృష్టికి తీసుకురావడంతో స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించానన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుడు, అక్రము ఫయాజ్, శ్యామ్, మాంజనేయులు, షఫీ, నాగరాజు, రియాజ్ పాల్గొన్నారు.

## పిఆర్సీని అమలు చేసేవరకు పోరాటం ఆగదు



ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :
12వ పిఆర్సీ ని అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న ఆర్థిక బకాయిలను చెల్లించే వరకు పోరాటం ఆగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిరక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, పిఆర్సీ అమలు చేయకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. కరోనాలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం తగదన్నారు. బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు. వీటి సాధన కోసం ఏప్రిల్ 1వ తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్, డి.సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మహబూబ్ బాషా, శివకుమార్, రామకేశవ, శివశంకర్, లక్ష్మీనారాయణ, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 28 ప్రభాతవార్త
శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవాకేంద్రంలో పుట్టపర్తి నారాయణాచార్యులు జన్మదిన వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు "సరస్వతి పుత్ర" అనే బిరుదు పొంది దాదాపు140కి పైగా రచనలు చేశారని , అందులో నవలలు, నాటకాలు,కావ్యాలు, సాహిత్య విమర్శలు మొదలైనవని అందులో మన ప్రొద్దుటూరు లోని శివాలయము వేదికగా చేసుకొని ఆ శివుని సాక్షిగా శివ తాండవం అనే ప్రసిద్ధ గ్రంథాన్ని రచించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్టిఏ రాష్ట్ర కోశాధికారి బోగా గంగాధర్, సంస్కృత అధ్యాపకులు రమణ, చరణ్, రమేష్, కార్తిక్ పాల్గొన్నారు.

## స్వచ్ఛరథం ప్రారంభించిన టిడిపినేతలు



సిద్ధవటం మార్చి 28 ప్రభాతవార్త
స్వచ్ఛ రథాన్ని టిడిపి నేతలు సిద్ధవటం మండల కేంద్రమైనలో స్వచ్ఛ రథాన్ని రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు టిడిపి నేతలు శనివారం సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ నూతన స్వచ్ఛ రథాన్ని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామాల్లో ఒక్కొక్క రోజు చొప్పున స్వచ్ఛ రథం గ్రామాల్లో పర్యటిస్తుందని గృహాల్లో ఉన్న ఇనుము, ప్లాస్టిక్, న్యూస్ పేపర్లు పుస్తకాలు, కొనుగోలు చేసి, గృహ నివాసులకు కావలసిన నిత్యవసర సరుకులు అందిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలకు లాభసాటిగా గృహాల్లో ఉన్న ప్లాస్టిక్ ఇనుము కొనుగోలు చేసి పేద బలహీన వర్గాల కుటుంబాలకు బాసటగా సరుకులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని మా ప్రభుత్వం పేదల ప్రజల ప్రభుత్వమని అన్నారు టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ గృహాల్లో ఉన్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు ప్రతి ఒక్కటి కొనుగోలు చేసి, సబ్బులు, ఉల్లిపాయలు, ఉప్పు, షాంపులు, చక్కెర, తదితర నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరుగుతుంది పేదలకు స్వచ్ఛ రథం ఎంతో లాభసాటిగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు ఏవో సోమశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, డిప్యూటీ ఎంపీడీవోలు, మెహతాబ్ యాస్మిన్, రవిచంద్ర వర్మ, సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పెరటి కోళ్లు పంపిణీ

చాపాడు. మార్చి 28.ప్రభాతవార్త :



జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానికవెలుగు కార్యాలయం నందు శనివారం స్వయం సహాయక సంఘ సభ్యులకు పెరటికోళ్ల పంపిణీ చేసినట్లు ఏపీఎం శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా తక్కువ సమయంలో అధిక గుడ్లు ఎక్కువ మాంసం ఇవ్వడంతో పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జీవన స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సురేంద్ర, సుబ్బరత్న, నాగన్న, స్వయంసహాయక సంఘసభ్యులు, వివోఏలు పాల్గొన్నారు.

## సిటిజన్స్' అధ్యక్షుడిగా ఆర్ముగం విశ్వనాథ్

నందలూరు, మార్చి 28 ప్రభాతవార్త :



మండలంలో గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 'సిటిజన్స్' సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్ముగం విశ్వనాథ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మల్లెల విజయుడు, ప్రధాన కార్యదర్శులుగా సయ్యద్ అమీర్, గోపినేని హిమగిరినాథ్ యాదవ్, కార్యదర్శులుగా ఎస్. చోటా నూర్, పి. మహేష్, బి. సాయికృష్ణ, ఎస్. జుల్ఫికర్, యంబలూరు నరసింహ శెట్టి, ఆదినారాయణ, నారపుశెట్టి వేణు ఎన్నికయ్యారు. అదనంగా సంస్థ నిర్వహణకు మార్గదర్శకత్వం వహించేందుకు 9 మంది గౌరవ అధ్యక్షులు, 9 మంది గౌరవ ప్రధాన సలహాదారులను కూడా నియమించారు. ఆర్ముగం విశ్వనాథ్ మాట్లాడుతూ దివంగత పోతురాజు మస్తానయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సంస్థ ప్రతిష్టను నిలబెట్టి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## మార్కెట్ గేట్ వసూలు వేలంపాట పూర్తి



యర్రగుంట్ల మార్చి 28 ప్రభాతవార్త:
మార్కెట్ గేట్ వేలంపాట శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రశాంతంగా ముగిసింది. 202627 సంవత్సరానికి గాను నిర్వహించిన ఈ వేలంలో ఎస్.సుమన్ కుమార్‌రెడ్డి రూ.13,03,900 లక్షలకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేష ఫణి,ఆర్ఐలు పాల్గొన్నారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ వేలంపాట విజయవంతంగా పూర్తయింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




దువ్వూరు, మార్చి 28, ప్రభాతవార్త:
మండలంలో 23 గ్రామ పంచాయతీల్లో తమ పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్ బాబులు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను అలాగే కంప చెట్లను తొలగించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అనే పథకం పై అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు కూడా తగ్గుతాయి అన్నారు. ఇళ్ళ వద్ద నీటి కుంటలు తదితర వాటిని తొలగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ, ఈవోపీఆర్డి హరికృష్ణ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తూగుట్ల రాజా

పులివెందుల మార్చి 28, ప్రభాతవార్త :
పట్టణంలో నూతనంగా అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్‌ను స్థానిక టీడీపీ నేత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి సోదరుడు తూగుట్ల రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం యువ నాయకుడు షఫీ సీఐకి మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు. బదిలీపై పులివెందుల అర్బన్ స్టేషన్‌కు సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ తన పదవిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాషా, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ విద్యా మందిరంలో ఘనంగా 54వ వార్షికోత్సవం

■ ముఖ్య అతిథిగా హాజరైన భూమిరెడ్డి ఉమాదేవి... ■ ఉపాధ్యాయ సంక్షేమానికి రూ.50 వేల విరాళం అందవేత

పులివెందుల మార్చి 28 ప్రభాతవార్త :
పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వ తీ విద్యా మందిరం లో 54వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని అని సభలో సగౌరవంగా తెలియజేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తన అనుభవా లను విద్యార్థులతో పంచుకున్నా రు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేరును నిలబెట్టేలా చదువులో రాణించాలని సూచిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.అదేవిధంగా ఉపాధ్యాయ సంక్షేమ అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.50,000 విరాళాన్ని పాఠశాల సమితి కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ఉమాదేవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న భూమి రెడ్డి ఉమాదేవి

## తూనికలు కొలతల శాఖ అధికారుల దాడులు



యర్రగుంట్ల మార్చి 28, ప్రభాతవార్త:
యర్రగుంట్ల పట్టణంలో శనివారం తూనికలు, కొలతలు శాఖ సీఐ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తున్న పలు ఫ్యాన్సీ, కిరాణా, గ్యాస్, బేకరీ షాపుల యజమాన్యాలపై 6 కేసులు నమోదు చేసినట్లు సిఐ రమేష్ రెడ్డి వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఎమ్మార్పీ ధరలు, కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ శివ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## యర్రగుంట్లలో టిట్కో గృహాల పంపిణీ..

యర్రగుంట్ల మార్చి 28, ప్రభాతవార్త :
యర్రగుంట్ల ప్రొద్దుటూరు రోడ్డులోని ఇండియన్ గ్యాస్ సమీపాన ఎన్టీఆర్ నగర్‌లో నిర్మించిన టిడ్కో గృహాలను రానున్న సోమవారం లబ్ధిదారులకు అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ఈ గృహాలను ప్రారంభించనున్నారు. 300 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన మొత్తం 1,584 గృహాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా ఉరుసు ఉత్సవాలు

దువ్వూరు, మార్చి 28, ప్రభాతవార్త:
దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ మక్కేషా వలి ఉరుసు ఉత్సవాలు శుక్ర, శనివారాల్లో వైభవంగా జరిగాయి. 559వ ఉరుసు ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన దువ్వూరు నుండి జెండా ఊరేగింపు గావించారు. అలాగే శనివారం దర్గా నందు ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని చదివింపులు చేశారు. అనంతరం రాత్రి ఖవాలి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరీక్ష కేంద్రంను పరిశీలించిన అధికారులు



యర్రగుంట్ల మార్చి 28, ప్రభాతవార్త:
యర్రగుంట్ల ముద్దనూరు రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రంను శనివారం యర్రగుంట్ల తాసిల్దార్ అమరేశ్వరి, సీఐ విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. ఎంఈఓ శివప్రసాద్ తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా సమస్య లేకుండా చూడాలని చెప్పారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.

## నేడే టీడీపీ ఆవిర్భావ దినోత్సవం..

బ్రహ్మంగారిమఠం మార్చి 28 ప్రభాతవార్త:
మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసింది. 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్చి 29 న ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రం లో ఘనంగా నిర్వహిస్తామని మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు.

## ఒక మోస్తారుగా వంట గ్యాస్ సరఫరా

దువ్వూరు, మార్చి 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరులోని రెండు గ్యాస్ ఏజెన్సీల ద్వారా శనివారం ఒక మోస్తరుగా వంట గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు మండల తహసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరులో 2 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా సూర్య గ్యాస్ ఏజెన్సీ నందు 1146 మంది వినియోగదారులు తమకు సిలిండర్లు కావాలని నమోదు చేసుకున్నారు. వారికి శనివారం 303 సిలిండర్లు పంపిణీ చేశారు. అలాగే వెల్లాల సంజీవరాయ గ్యాస్ ఏజెన్సీ నందు 1302 మంది గ్యాస్ కొరకు నమోదు చేసుకోగా శనివారం 622 వంట గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మండలంలోని గ్యాస్ వినియోగదారులకు ఒక మోస్తారుగా గ్యాస్ అందినట్లు ఆయన పేర్కొన్నారు. మిగతా సిలిండర్లు త్వరలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

## నేడు మాధవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సిద్ధవటం, మార్చి 28 ప్రభాతవార్త
సిద్ధవటం మండలం పరిధిలోని మాధవరం 1 లో ఆదివారం శ్రీ శ్రీనివాస మల్టీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ భవనాసి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాధవరంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ హెల్త్ కేర్ క్లినిక్ నందు మార్చి 29 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం నందు బిపి,షుగర్, ఈసీజీ ఉచితంగా చేయబడతాయని తెలిపారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బైన శ్రీనివాసరావు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా పరీక్షిస్తారని తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఈ శిబిరానికి రావాలని కోరారు. అలాగే ప్రముఖ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అంపాబత్తిని గౌరి శిబిరంలో పాల్గొంటారన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, ఆయాసం తదితర ఆరోగ్య సమస్యలకు వారు ఉచితంగా పరీక్షిస్తారన్నారు. శిబిరానికి విచ్చేసిన వారికి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. తదుపరి చికిత్సలు అవసరమైన వారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారని తెలిపారు. అపాయింట్మెంట్ కొరకు 9505046850 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## దేవస్థాన భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

వేంపల్లె: మార్చి 28 ప్రభాతవార్త



శ్రీ వృషభలేశ్వర దేవస్థాన చైర్మన్ పివి రమణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవస్థాన భూములు మరియు గదులు ఎక్కడ గాని అక్రమాలకు గురి చేస్తే ఉపేక్షించేది లేదు అని తెలిపారు. కొంతమంది వృషభలేశ్వర దేవస్థాన భూములను అక్రమంగా కబ్జా చేస్తున్న విషయం తెలిసిన వెంటనే, కార్యనిర్వహణ అధికారిని మరియు దేవస్థాన కమిటీ సభ్యులను పంపి అక్రమనకు గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దేవస్థానం సంబంధించిన భూముల సర్వే నెంబరు 1లో వృషభలేశ్వర దేవస్థానం చుట్టూ ప్రాంతంలో 128 ఎకరాల దేవుని మన్యం ఉన్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని కార్యనిర్వాహణ అధికారి దృష్టికి తీసుకుపోగా, కార్యనిర్వాహణాధికారి సుభాష్ మాట్లాడుతూ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసే అందుకు వేంపల్లి తహసిల్దార్ కు అర్జీ కూడా ఇవ్వడం జరిగింది. అని అలాగే అతి త్వరలో దేవస్థాన భూములు కు సర్వే చేయించి సంబంధిత భూముల చుట్టూ ఫినిషింగ్ ఏర్పరచడం జరుగుతుందని మీడియా సమావేశంలో తెలియజేశారు.

## 26న కడపలో బ్రాహ్మణ సమ్మేళనం

వేంపల్లి:మార్చి 28(ప్రభాత వార్త )



బ్రాహ్మణ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లేందుకు ఏప్రిల్ 26న బ్రాహ్మణ చైతన్య వేదిక కడప అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో కడప నగరంలో బ్రాహ్మణ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బ్రహ్మణ చైతన్య వేదిక సంఘం నాయకులు పివిఎస్ వి ప్రసాదరావు, రఘునాథరావు, పిడతల గోపాలకృష్ణ, చంద్రమోళి శర్మ తెలిపారు. శనివారం కడపలో వారు విలేకరులతో మాట్లాడుతూ కడప నగరంలో ఐఎంఏ హాలులో 26 న ఉదయం 10గంటలకు సభ ప్రారంభం అవుతుందని చెప్పారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ముఖ్య అతిధిగా వస్తున్నట్లు చెప్పారు. అలాగే కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, రాష్ట్ర నాయకులు సిరిపురం శ్రీధర్, డొక్కా నాగ బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, చివుకుల దుర్గా ప్రసాద్ లు హజరు అవుతున్నట్లు తెలిపారు. కాబట్టి జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులు అందరూ సభకు హజరు కావాలని కోరారు. అయా రంగాలలో నైపుణ్యం చూపుతున్న ఉద్యోగస్తు లను, మేధావులను బ్రాహ్మణ సంఘం సన్మానిస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో బ్రహ్మణ నాయకులు శ్రీధర్ రావు, శశి లు పాల్గొన్నారు.

## ఓ ఇంట్లో చోరికి పాల్పడిన దుండగులు

### బంగారు, నగదు అపహరణ.. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు

వేంపల్లె: మార్చి 28 ప్రభాతవార్త
గుర్తు తెలియని దుండగులు ఓ ఇంట్లో చోరికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక శ్లోకా పాఠశాల ప్రాంతంలో బాధితురాలు షేక్ అఖిల నివాసముంటున్నారు. బాధితురాలు కడప సమీపంలోని కొప్పర్తి డెక్సన్ సంస్థ సిసి కెమెరాల విభాగంలో ఉద్యోగం చేస్తున్నారు. భర్త ఇటివల మృతి చెందడంతో వేంపల్లె పట్టణంలోనీ శ్లోకా పాఠశాల ప్రాంతంలోని జమ్మిచెట్టు వద్ద నివాసం ఉంటున్నారు. డెక్సన్ సంస్థలో రాత్రి డ్యూటీ ఉండడంతో శుక్రవారం ఇంటికి బీగాలు వేసి, పిల్లలను తన తల్లి ఇంట్లో వదిలి వెళ్లారు. శనివారం డ్యూటీ నుంచి తిరిగి తన ఇంటికి చేరుకోగా బీగాలు పగులగొట్టి ఉన్న విషయాన్ని గుర్తించి తన తల్లిని పిలిపించి ఇంట్లోకి వెళ్లారు. బీరువా పగలగొట్టి బంగారు, వెండి తో పాటు రూ.50 వేలు నగదు అపహరణ చేసినట్లు గుర్తించారు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించగా, సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిసరాలను పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శం

పులివెందుల, మార్చి 28 ప్రభాతవార్త :



సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శం అని అర్బన్ సిఐ శ్రీరామ్ అన్నారు. ఆయన దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రామిశెట్టి శివశంకర (డాక్టర్ ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ఎస్ సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, వికలాంగుల నెట్‌వర్క్ నాయకులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, టీచర్ సరస్వతి, ప్రణీత్ రాయల్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ.. కొత్త పింఛన్లు ఎప్పుడు?

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

వేంపల్లి మార్చి 28 ప్రభాతవార్త
కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఎప్పుడు ఇస్తారని ముఖ్యమంత్రిని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి 22 నెలలు అయిందని, ఈ 22 నెలల కాలంలో ఎంతోమంది కొత్తగా వృద్ధాప్య, వితంతు దివ్యాంగుల పెన్షన్లకు అర్హులయ్యారని, వారిని గురించి కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని తులసి రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెన్షన్ల కోసం రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పటికే చాలా ఆలస్యమైంది.కనీసం మే ఒకటో తేదీ నుంచి అయినా కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు ఇస్తారు? కూటమి అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. సూపర్ సిక్స్ హామీలు చేర్చడం జరిగింది అని తులసిరెడ్డి గుర్తు చేశారు.ఈ పథకం కింద దాదాపు 17 లక్షల మంది అర్హులు ఉన్నారు.నెలకు నాలుగు వేల రూపాయలు చొప్పున ఈ 22 నెలల్లో ఒక్కొక్కరికి 88 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఎగొట్టడం జరిగింది. మే 1వ తేదీ నుంచైనా ఈ పథకం కింద అర్హులైన వారందరికీ 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే విద్యా దీవెన,వసతి దీవెన పథకాల కింద పెండింగ్లో ఉన్న 8500 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీ సీతారామ కళ్యాణోత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ అదనపు ఈవో, జేఈవో, కలెక్టర్, ఎస్పీ,

ఏర్పాట్లపై గుత్తేదారులకు దిశా నిర్దేశితం

కళ్యాణోత్సవానికి వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి దంపతులు హాజరు

ఏప్రిల్ 01వ తేదీ టీటీడీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం









.ఒంటిమిట్ట మార్చి.28 (ప్రభాతవార్త )

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ఏప్రిల్ ఒకటో తేదీన నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం శనివారం టీటీడీ బోర్డు అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్, కడప జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సచ్చేత్ విశ్వనాథ్, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా వారు కోదండ రామస్వామి సందర్శనార్థం ఆలయంలోకి ప్రవేశించడం జరిగింది. ఆలయ అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో వారికి స్వాగతం పలికారు. వారి గోత్రనామాలతో శ్రీ కోదండ రామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల నిమిత్తం ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం స్వామి దర్శనార్థం ఏర్పాటుచేసిన క్యూలైన్లను, అన్నప్రసాద కేంద్రాలను ఆలయం వెలుపల లోపల పరిసర భాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చేయవలసిన పనులు ఏమైనా ఉంటే సత్వరమే పూర్తి చేయాల్సిందిగా గుత్తే దారులను ఆదేశించడం జరిగింది. సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించే కళ్యాణ వేదిక వద్దకు తరలివెళ్లి స్థలాలను, వేదిక పరిశీలించడం జరిగింది. సీతారామ కళ్యాణోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పెండింగ్లో ఉన్న పనులన్నీ సక్రమంగా అతి జాగ్రత్తగా పూర్తి చేయాలంటూ గుత్తేదాలను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ను పరిశీలించడం జరిగింది. జిల్లా క్షేత్రస్థాయి సమావేశాన్ని టీటీడీ కార్యాలయ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా టీటీడీ ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటో తేదీన నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు దంపతులు ప్రభుత్వ లాంఛనాలతో రావడం జరుగుతుందని చేపట్టాల్సిన పనులన్నీ గుత్తే దారులతో పూర్తి చేయించి ప్రతి పనిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ చిన్నపాటి సమస్య తలెత్తిన ఎప్పటికప్పుడు సరి చేయాల్సిందిగా అధికారులను సమావేశంలో ఆదేశించడం జరిగింది.. ఆలయం వద్ద, కళ్యాణ వేదిక, హెలి ఫ్యాట్ వద్ద జాగ్రత్తగా పనులు చేయించాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవానికి వస్తున్న భక్తులకు సౌకర్యాల విషయంలో ఎటువంటి లోటు ఉండకూడదన్నారు. పద్ధతి ప్రకారం క్రమబద్ధీకరించాలన్నారు. జిల్లా క్షేత్రస్థాయి ప్రభుత్వ,టిటిడి అధికారులు ఐకమత్యంగా బాధ్యతలు నిర్వహిస్తూ సీతారామ కళ్యాణోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యాచరణ సమర్ధవంతంగా ఉండేలా ముందుగానే అధికారులు చూసుకోవాలన్నారు. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ,పోలీస్ వ్యవస్థ, ఫైర్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఆరోగ్య, ఏపీఎస్ఆర్టీసీ, ప్రజా సంబంధాల శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించి కళ్యాణోత్సవానికి పూర్తి సన్నద్ధతతో సమాయత్తమవ్వాలన్నారు. వేసవికాలం కావడం చేత ఎండ తీవ్రత చేత ఉత్సవాలకు వస్తున్న భక్తులు సొమ్మసిల్లిపోయే పోయే అవకాశం ఉందని ఆరోగ్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్కడక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ నాణ్యత గల మందులు, అత్యవసర అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉంచుకుని భక్తులను రక్షించాల్సిన బాధ్యత వైద్య వ్యవస్థపై ఉందన్నారు. కళ్యాణోత్సవ సందర్భంలో గ్యాలరీలలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు మజ్జిగ ,మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అన్న ప్రసాదాలు విరివిగా అందించాలని ఆదేశించాడు. ఏది ఏమైనప్పటికీ అధికారులందరూ కలిసికట్టుగా సమిష్టిగా బాధ్యతలు నిర్వర్తించి సీతారామ కళ్యాణోత్సవ ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసి స్వామివారి చరిత్ర ఆలయ చరిత్రను నలు దిశల వ్యాపింప చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని జగదభి రాముని కృపాకటాక్షాలు ప్రజలందరి పైన ఉండాలని ఆకాంక్షించారు.









## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రుల వర్చువల్ సమీక్ష సమావేశం



రాజంపేట, మార్చి 28 ప్రభాతవార్త

ఒంటిమిట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ మంత్రుల ఆధ్వర్యంలో శనివారం వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సచివాలయం నుండి మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సవిత, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. భద్రత, రవాణా, తాగు నీరు, పారిశుద్ధం వంటి మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

## బద్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



బద్వేలు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త

బద్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ అడ్వకేట్ దేవి రెడ్డి బ్రహ్మారెడ్డికి ప్రజాసంఘాలు ఘనంగా సన్మానం నిర్వహించాయి. బద్వేల్లోని ఆయన స్వగృహంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని దుశ్శాలువా, పూలమాలతో ఆయనను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బద్వేల్ గురుమూర్తి, పట్టణ అభివృద్ధి సొసైటీ కోశాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షుడు సాధన శ్రీనివాసులు, పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ. సత్తార్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు షేక్ షామీర్, పట్టణ కార్యదర్శి పవన్ కుమార్, వృత్తిదారుల సంఘం కార్యదర్శి జి. నాగార్జున, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుడు మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో, ప్రేమతో సన్మానం చేసిన బాల్యమిత్రులు, సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయానికి కట్టుబడి అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు వైయస్సార్సీపీ నేతల సన్మానం



బద్వేలు అర్బన్, మార్చి 28 , ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలో వైయస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కనిశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కనిశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో వైయస్సార్సీపీ పాలనలో బద్వేల్ మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఎప్పుడూ లేని విధంగా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ వైయస్సార్సీపీకి మద్దతు ఇచ్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇన్‌చార్జి సుబ్బరాజా, నటుకుల ప్రసాద్, షేక్ జిలాని భాష, చుండూరు సురేంద్ర, అనుమలశెట్టి గురుప్రసాద్, శంకూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ దివాస్

నిమ్మనపల్లి మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద శనివారం స్వచ్ ఆంధ్ర స్వచ్ దివాస్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పక్రుద్దీన్ సాహెబ్ ఏవో రమేష్ బాబు డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పద్మావతి లు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా. వీరు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ చర్యలు ప్రారంభం

- పాత బస్టాండులోకి ప్రైవేటు వాహనాలకు అనుమతి లేదు





ప్రొద్దుటూరు క్రైం, మార్చి 28, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అధికారులు మొదలెట్టారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండగ రోజు అధికారులతో ట్రాఫిక్ నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పాత బస్టాండులో ఆర్టీసీ బస్సులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రకాష్‌నగర్ రోడ్డు గుండా వచ్చే ఆర్టీసీ బస్సులను కచ్చితంగా పాత బస్టాండులోకి వచ్చేలా ఆర్టీసీ అధికారులు పోలీసు శాఖ, మున్సిపల్ అధికారులు కృషి చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి చంద్ర మోహన్, డీఈమొగిలిచండు రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్‌బాషా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజగోపాల్, త్రీటౌన్ సీఐ, ఎస్పై సంజీవరెడ్డి, ఇతర పోలీసు అధికారులు టౌన్ ప్లానింగ్ శాఖ సిబ్బంది పర్యవేక్షణ నడుమ పాత బస్టాండు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ పాత బస్టాండుకు వచ్చి బస్సులు ఎలా వరుస క్రమంలో నిలపాలి, పీఎన్ఆర్ కాంప్లెక్సు వద్ద బస్సులు ఆపకుండా పాత బస్టాండులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు. పాత బస్టాండులో ట్రైర్లను తొలగించడంతో మున్సిపల్ డీఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీసు అధికారులు కలిసి మున్సిపల్ ట్రాక్టర్లలోకి ట్రైర్లు ఎక్కించి కంపోస్ట్ యార్డుకు తరలించారు. దీంతో ట్రైలర్లను అక్కడినుంచి తొలగించి పనులు అక్కడ ఏర్పాటు చేసుకున్న దుకాణ యజమానులు తీసుకున్నారు.

### డివైడర్‌ను తొలగిస్తే..

సబ్ రిజిస్టరు కార్యాలయం ముందు ఉన్న డివైడరును కొంత భాగం తొలగిస్తే ఆంధ్ర కేసరి రోడ్డులో నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు పాత బస్టాండులోకి వెళ్లి 2వ మార్గం గుండా బయటికి వెళ్లేందుకు అవకాశం కల్పించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి చేసిన సూచన మేరకు అధికారులు చర్యలు చేపడతామని చెప్పారు. 1, 2 రోజుల్లో డివైడరును తొలగించి బస్సులు లోనికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని వివరించారు. పాత బస్టాండులో ఉన్న చిరు వ్యాపారులకు వారికి కేటాయించిన స్థలం వరకే దుకాణాలు పెట్టుకోవాలని రోడ్డుపైకి వచ్చి స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.

## ఐపీఎల్ నేపథ్యంలో లాడ్జీలలో ఆకస్మిక తనిఖీ

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 28, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ పర్యవేక్షణలో ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని లాడ్జీలు, డార్మిటరీలను శనివారం సీఐ నాగభూషణ్, ఎస్సైలు శ్రీకాంత్, కేసీ రాజులు తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీ చేశారు. లాడ్జీల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లాడ్జీలలో, డార్మిటరీలలో బస చేసిన వారి వివరాలను పరిశీలించి కొత్త వ్యక్తులు మరియు అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వేలిముద్రలను సేకరించి వివరాలు ఆరా తీశారు. లాడ్జిలలోని రిజిస్టర్లు, సీసీ కెమెరాల నిర్వహణ, తదితర వాటిపై ఆరా తీశారు. లాడ్జీల్లో బస చేసే వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు అందించాలని సీఐ తెలిపారు. ఐపీఎల్ జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టర్లకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి లాడ్జి నిర్వాహకులు, గదులు అద్దెకు ఇవ్వకూడదని, ఇస్తే లాడ్జీ నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.



## జిల్లాను వ్యర్థరహితంగా రూపొందించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు వ్యర్థ రహిత(జిరో వేస్ట్) కేంద్రాలుగా మారాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ కలసి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని వాటిని సరైన విధంగా వేరు చేసి నిర్వహించకపోతే పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. తడి చెత్త, పొడిచెత్త, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ హానికర వ్యర్థాలను వేరు చేయడం తప్పనిసరి అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామ పంచాయితీలో స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి వాటికి బదులుగా నగదు లేదా వస్తువులు అందించే విధానం అమలులో ఉందన్నారు. పర్యాటక ప్రదేశాలు, అడవుల్లో చెత్త పారవేయడం వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ శుభ్రతా సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి తీసుకెళ్లి ప్రతి ఇంటిని కూడా జిరో వేస్ట్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు, హెచ్ఓడి రామ్‌ప్రసాద్‌రెడ్డి, డిపిఓ రాధమ్మ, డిఎల్‌డిఓ అమరనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో మరింత నాణ్యత పెరగాలి





కడప, మార్చి 28 ప్రభాతవార్త :

జిల్లాలో నిర్వహణలో ఉన్న అన్న క్యాంటీన్లు అన్న క్యాంటీన్లో మరింత నాణ్యత పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఉదయం కడప జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలకు వాడే కంటెయినర్లు, డైనింగ్ శుభ్రత, నీటి సదుపాయం, భోజనం రుచి, శుచి వంటి అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కాంటీన్ నిర్వహణ, భోజనము వడ్డించడం వంటి విషయాలను క్యాంటీన్లో భోజనానికి వచ్చిన ప్రజలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఆహారం రుచిగా, శుచిగా బాగుంది అని తెలపగా.. క్యాంటీన్ పరిసరాల్లో కొంత పారిశుధ్య లోపాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులను మందలించారు. అన్న క్యాంటీన్ లను మరింత శుచిగా, ఆరోగ్యకరంగా నిర్వహించాలన్నారు. మన ఇళ్లలో ఎలా అయితే అత్యంత శుభ్రంగా వంటశాల, డైనింగ్ లను ఉంచుకుంటామో అలాగే అన్న క్యాంటీన్ లను కూడా అత్యంత స్వచ్ఛంగా ఉంచాలని సంబంధిత నిర్వాహకులు, అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పి ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు, కళాశాలల సమీపంలో డ్రగ్స్ విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పి ధీరజ్ కునుబిల్లిలు తెలిపారు. శనివారం మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని వారు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నివారణ, రవాణాను అరికట్టేందుకు ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, విద్యాసంస్థల సమీపాల్లో మాదకద్రవ్యాల ఉత్పత్తుల వినియోగం, అమ్మకాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి కునుబిల్లి మాట్లాడుతూ ఈ ఏడాదిలో జనవరి నుంచి మార్చి వరకు జిల్లాలో మూడు గంజాయి కేసులు పెట్టడం జరిగిందని, 190కిలోలను సీజ్ చేయడం జరిగిందని, 16 మంది నిందితులను గుర్తించి వారిలో పదిమందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆపరేషన్ వజ్రప్రహార్ పేరుతో 30రోజులు పాటు నిరంతరం మాదకద్రవ్యాల నిరోదిక కార్యక్రమాన్ని ప్రారంభం అయిన తరువాత జిల్లాలో సింథటిక్ డ్రగ్స్ వినియోగానికి అరికట్టడం, చిల్లర విక్రయ నెట్‌వర్క్‌లను నిర్మూలించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘీక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పిలు డ్రగ్స్ గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో తదితర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాయచోటీ ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా రవాణాశాఖ అధికారి, డిఈఓ, అటవీశాఖ అధికారి, ప్రొహిబిషన్, అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు, డిఎస్‌పి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలోనే కార్మిక సంక్షేమానికి కృషి

నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కార్మిక సంక్షేమానికి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం అవెన్యూరోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ టియూసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే వైఎస్ఆర్‌సిపి ప్రధాన లక్ష్యం అన్నారు. వైఎస్ఆర్ టియూసి ద్వారా కార్మికుల సమస్యలపై ప్రజాస్వామ్యం పద్ధతిలో పోరాడుతూ పరిష్కారాల దిశగా ముందుకు తీసుకెలుతామన్నారు. కార్మికులకు న్యాయం జరిగేలా పార్టీ ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్మికులు అండగా నిలిచి ట్యాక్సీ, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.10వేలు ఇచ్చి ఆదుకొన్నారన్నారు. చేనేత కార్మికులకు ఏటా రూ.24వేలు అందించిన ఘనత వైకాపాదే అన్నారు. ఆర్టీసిని ప్రభుత్వ పరం చేసి కార్మికులకు భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టియుసి జిల్లా అద్యక్షులు వేణుగోపాల్, మస్తాన్‌రెడ్డి, సురేంద్ర, ఎన్.మస్తాన్‌ఖాన్,నాగరాజరెడ్డి, రేవతి, షఫి, ఫయాజ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవాసంస్థను సందర్శించిన స్కౌట్స్ విద్యార్థినులు

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని దేవతానగర్‌లో ఉన్న చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థను మదనపల్లె మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన స్కౌట్స్ విద్యార్థినులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ విద్యార్థినులు వెంట తీసుకొచ్చిన చైతన్య సేవాసంస్థలోని పిల్లలకు చూపించి వారితో ఉల్లాసంగా గడిపారు. ఈసందర్భంగా సేవాసంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి మాట్లాడుతూ స్కౌట్స్ అంటే సేవ, యువత అన్నింటిలో ముందుండమే కాకుండా సేవా కార్యక్రమాల్లో ముందు ఉండడానికి చిన్న వయస్సు నుండే స్కౌట్స్ విభాగాన్ని ఎంచుకొని దాని ద్వార సేవలు అందిస్తూ పరులకు ఉపయోగపడడం నేర్పిస్తున్న మోహన్‌వల్లి అధ్యాపకురాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్వెల్ వేడుకలు




ప్రొద్దుటూరు మార్చి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినిలకు డిప్లమా రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ వై ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే విద్యార్థుల శ్రమ పట్టుదల క్రమశిక్షణను ప్రశంసించారు. కళాశాల కో డైరెక్టర్ శైలూష మాట్లాడుతూ డిప్లమా సాంకేతిక విద్యలో వివిధ రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అలాగే డిప్లమా లోనే కాకుండా ఉన్నత చదువులలో కూడా రాణించాలని ఆమె సూచించారు. కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి లు మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసించడం ప్రతి విద్యార్థికి కల వంటిదని అలాంటి విద్యను తమ కళాశాల అందించడం ఎంతో సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే అధ్యాపకులు కూడా విద్యార్థులకు తమ అనుభవాలను పంచుతూ ప్రేరణత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం రామసుబ్బమ్మ వివిధ విభాగ అధిపతులు ఆలీ సుకుమార్ జాబీర్ డాక్టర్ లావణ్య, అధ్యాపకులు ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వేణు గానాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి



ఒంటిమిట్ట మార్చి 28 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో రెండవ రోజు శనివారం వేకువ జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేలుకొలుపు కార్యక్రమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిన శ్రీ సీతారామ లక్ష్మణ మూలవిరాట్యులకు స్నపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నూతన వస్త్రాలతో వివిధ రకాల పుష్పాల కనక భూషణ తరువులతో అద్భుతంగా అలంకరించారు. అనంతరం వేణు గాన అలంకారంలో శ్రీరామచంద్రమూర్తిని అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భాజా భజంత్రీల, మంగళ వాయిద్యాల, కోలాటాల కేరళ నిత్య ప్రదర్శనల పరంపరలో కన్నుల పండుగగా గ్రామోత్సవం కొనసాగింది. ఈ గ్రామోత్సవంలో భక్తులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ గ్రామోత్సవంలో కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేణుగాన అలంకారంలో శ్రీరామచంద్రమూర్తి దివ్య మనోహర రూపం భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక భావనల పారవశ్యం ప్రతిబింబించింది. వేణు గానము సంగీతానికి ప్రసిద్ధి. సంగీత ధ్వనులతో అలరించిన కోదండరామస్వామి పిల్లల గ్రోవి చేతబట్టి కృష్ణయ్య అలంకారంలో దివ్య మనోహర మందహాసముఖముతో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించడం జరిగింది. శ్రీరామచంద్రుడు ధర్మ స్వరూపనిగా దర్శనమిస్తుండగా భక్తులు పరవశించారు. వేణువు దైవిక సంగీతానికి ప్రతీక. మనసులో ఎటువంటి ఆలోచనలు లేకుండా నిర్మలమైన భక్తితో భగవంతున్ని భక్తుడు స్మరించాలని సూచిస్తుంది. శ్రీరాముని శాంతస్వరూపం, శ్రీకృష్ణుని లీలలను మనసులో స్మరించుకుంటూ స్మరిస్తారు. వేణుగాన అలంకారంలో ఉన్న శ్రీరామచంద్ర ప్రభువు దర్శన భాగ్యం కొరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు క్యూలైన్లో నిల్చుకుని తన్మయత్వంలో వీక్షించడం జరిగింది. పిల్లల గ్రోవి చేత పట్టుకొని కృష్ణునిగా జగదభిరాముని గ్రామోత్సవం కొనసాగగా భక్తులు కనులారా వీక్షించి శ్రీరామ నామ జపాలు చేస్తూ తన్మయత్వంలో పరవశించి పోయారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు కవి సమ్మేళనాలు, హరి రామ కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం సందర్భంగా వివిధ ప్రాం తాల



నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆల యానికి తరలివచ్చి క్యూలైన్ల ద్వారా శ్రీ సీతారామ లక్ష్మణ మూలవర్లను తనివి తీరా దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామోత్సవంలో పాల్గొన్నారు.



రు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు టీటీడీ సిబ్బంది ప్రసాదము, అన్నదాన కార్యక్రమం, మంచినీరు సంతృప్తికరంగా అందించారు. ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గ్రామోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది.

### ప్రభుత్వ పాఠశాలల్లో చేరి

## ఉన్నత స్థాయికి ఎదగాలి



వేంపల్లె:మార్చి28(ప్రభాత వార్త )

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తున్నదని కాబట్టి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురు చేరుకూరి శ్రీనువాసులు కోరారు. శనివారం స్థానిక చింతలమడుగుపల్లెలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం మన ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రభుత్వ బడిలో నే చేరుద్దాం అనే గోడ పత్రికలను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో విద్య కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు యూటీఎఫ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాం, తల్లికి వందనం పేరుతో ప్రతి ఎడాది రూ 15,000 తల్లిదండ్రుల అకౌంట్లు లో వేస్తున్నట్లు తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పేరుతో వారానికి ఐదు గుడ్లు ప్రతిరోజు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, రకరకాల కూరగాయల కూరలతో భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలల్లోప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు పాఠాలు బోధిస్తారని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ బడుల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు. అనంతరం కరపత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేసి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి సుదర్శన్, యుటిఎఫ్ నాయకులు పజ్జు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మందులు వాడకుండానే అధిక దిగుబడి



సుండుపల్లె, మార్చి 28,ప్రభాతవార్త :

మండలంలోని రైతులందరు చెరువుల కింద కుంటల క్రింద బోర్ల క్రింద మరియు పింఛ ప్రాజెక్టు కింద వరి సాగు చేసినారు ఎలాంటి రోగాలు రాకుండా ఎలాంటి మందులు స్ప్రే చేయకుండా అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఎపిసి ఆర్ పిఎఫ్ రాయలసీమ సీమ జోన్ అగ్రికల్చర్ అధ్యక్షుడు అమృనాయక్ తెలియజేసారు. వరి సాగు చేస్తేగతంలో కనీసం మూడుసార్లు అయిన వరి పైరు పైన మందులను స్ప్రే చేసే వాళ్ళము కాని ఈ సంవత్సరం రవిలో వేసుకున్న వరి పంట ఎలాంటి రసాయన మందులు వాడకుండా వరి అధిక దివ్వడి వచ్చే అవకాశం ఉందనియు,మన సుండుపల్లె ఆగ్రోలో తెలంగాణ సన్నాలు వడ్లను తెచ్చి నారు వేసుకున్నామనియు, డిసెంబర్ 12వ తేదీ నుండి జనవరి 12 లోపల వరి నాటుకున్నామనియు, ఎలాంటి రోగాలు రాకుండా మంచి దిగు బడి వచ్చే అవకాశం ఉందనియు,మండలంలోని రైతులందరు చాలా సంతోషంగా ఉన్నారని ఆయన తెలియజేసారు.

# స్వచ్ఛ రాజంపేటగా మార్చేందుకు చిత్తశుద్ధితో పని చేయాలి

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, మార్చి 28 ప్రభాతవార్త

స్వచ్ఛ రాజంపేట స్వర్ణ రాజంపేట గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు మున్సిపల్ అధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కోరారు. ప్రజలు కూడా భాగస్వామ్యమై సహకరించాలని పిలుపునిచ్చారు .చెత్త కేవలం పనికిరాని వస్తువులు కాదు చెత్త అంటే సంపదనీ,చెత్తను రీసైకిల్ చేయడం ద్వారా సంపదను సృష్టించవచ్చన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలను,ఇతర సంస్థలను జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ గా మార్చడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ దిశగా ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని,ప్రతి ఇంటి నుంచి చెత్తను వేరు వేరు విధాలుగా వర్గీకరించడం,రీసైక్లింగ్ చేయడం,పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందవచ్చు చమర్తి తెలియజేసారు. అంతకుముందు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను మహిళలు అధికారుల చేత చమర్తి చేయించారు.ఈ కార్యక్రమంలో పట్టణ



స్వచ్ఛ సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్,మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమోళి,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, ప్రముఖ డాక్టర్ నవీన్ చంద్ర,క్లస్టర్ ఇన్చార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, ఎస్సీ రాష్ట్ర సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్, మెప్మా అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా చైత్ర మాసం పూజా

గోపవరం. మార్చి 28. ప్రభాతవార్త.



మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం రెండవ శనివారం ప్రారంభంతో వైభవంగా హోమం,అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ శనివారం స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కావున స్వామి కి ప్రత్యేక అభిషేకం హోమం ఉంటుంది,అలాగే స్వాతి నక్షత్ర కంకణం లక్ష్మి అమ్మ వారి గంధం అచ్చు స్వామి తాంబులం అందిస్తారు అని తెలిపారు,చైత్ర మాసం లో చాలా అరుదు గా స్వాతి నక్షత్రం వస్తుంది అని అలాగే విష్ణు దేవుని కి ప్రీతికరం రోజు శనివారం స్వామి జన్మ నక్షత్రం కనుక స్వామి వారి అభిషేకం లో పాల్గొన స్వామి వారిని దర్శించటం వలన నవ గ్రహ శాంతి,చీడ,పీడ గ్రహ దోషాలు తొలగిపోయి ధన ప్రాప్తి,ఋణ విముక్తి,కళ్యాణం,సంతానం ప్రాప్తి కలుగుతుందని తెలిపారు,తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు వల్లేరవారి పల్లె గ్రామానికి చెందిన గుర్రంపాటి. శ్రీనివాసులు రెడ్డి వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్,మార్చి 28 ప్రభాత వార్త

స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపవర్ ఇంజనీర్స్ విత్ క్వాంటం కంప్యూటర్ ఇన్పైర్డ్స్ అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సును శనివారం నిర్వహించారు .నిపుణుల సమక్షంలో మొట్టమొదటి సారిగా ఆఫ్లైన్ మరియు ఆన్లైన్లో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో మొదటగా క్వాంటం టెక్నాలజీ ఎరా ఇంట్రడక్షన్ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ యల్లా రామచంద్రరావు ప్రసంగించారు. అలాగే ట్రిబుల్ ఐటీ ధార్వాడ్ కు చెందిన ప్రొఫెసర్ అశ్వత్ బాబు క్వాంటం కంప్యూటర్ మరియు దాని అప్లికేషన్స్ పై ప్రసంగించారు. ఆ తర్వాత శ్రీ శిరిజాయ్ గంగూలి యూనివర్సిటీ ఆఫ్ లండన్ ,యూకే హైబ్రిడ్ క్వాంటం డాన్స్ ఫర్ మద్యులర్ జనరేషన్ అనే అంశంపై ఆన్లైన్లో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ , ప్రొఫెసర్ కె వెంకటరమణయ్య మరియు డీన్ ప్రొఫెసర్ సి .నాగరాజు మాట్లాడుతూ, క్వాంటం కంప్యూటర్ ఆవశ్యకతను తెలుసుకొని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం యోగివేమన విశ్వవిద్యాలయ గణిత విభాగం ఆచార్య జి. కాత్యాయని ,ఎలక్ట్రానిక్ మరియు కమ్యూనికేషన్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ షఫీయుల్లా ఆధ్వర్యం



లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి 200 పైగా విద్యార్థిని విద్యార్థులు ప్రత్యక్షంగా, 500 మందికి పైగా విద్యార్థులు ఆన్లైన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు నుండి వచ్చిన రామచంద్రరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఔత్సాహితులైన విద్యార్థులకు క్వాంటం ఇంటర్న్ షిప్ లను అందుబాటులోకి తెస్తామనిచెప్పగా, స్పందించిన యూనివర్సిటీ ఉపకులపతి బెల్లంకొండ రాజశేఖర్ గారు వాటికి సంబంధించిన మేరకు MOU లను కుదుర్చుకోవడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.నేషనల్ మరియు ఇంటర్నేషనల్ లెవెల్ లో వక్తలను ఆన్లైన్ ,ఆఫ్ లైన్ ద్వారా విద్యార్థులను ఒకే ఫ్లాట్ ఫారం పైకి పిలిపించినందుకు, వారి సేవలను ఉపయోగించుకొని ,క్వాంటం టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ యోగి వేమన యూనివర్సిటీ ముందంజలో ఉండాలని ఆశించారు.

## విజయవంతమైన బండలాగుడు పోటీలు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 28 ప్రభాత వార్త

వసంతపేట అయోధ్య నగర్ యందు వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శనివారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీల బలప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా ప్రొద్దుటూరు ఓఎంఆర్ కాలనీకి చెందిన ద్వారశల గుర్వి రెడ్డి ఎద్దులు మొదటి బహుమతిగా లక్ష రూపాయల బహుమతిని గెలుచుకొని దాత మార్తల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. రెండవ బహుమతిగా రంగసాయి పల్లెకు చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి రెండవ బహుమతి దాత శేగి రెడ్డి గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా 50వేల రూపాయలు అందుకున్నారు. మూడవ బహుమతిని నంద్యాల జిల్లా అల్లగనూరుకు చెందిన కట్టుబడి రోలీ ఎద్దులు గెలుపొంది దాత డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, కుడుముల ప్రభాకర్ రెడ్డి, నందం ఈశ్వరయ్య అలా ద్వారా 50 వేల రూపాయల బహుమతిని అందుకున్నారు. పాల్గొన్న ప్రతి ఎద్దుల యజమానులకు కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి దేవస్థానం అయోధ్య నగర్ వసంతపేట వారు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

సుండుపల్లె, మార్చి 28,ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఎన్ జే ఆర్ కాలనీ ఆరోగ్యపురంలో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారికి అభిషేకము అనంతరం పూల అలంకరణ ధూప దీప నైవేద్యం సమర్పించడం జరిగినదని మహా హారతి ఇవ్వడం జరిగినదని అలాగే దేవాలయంలో ఉన్నటువంటి మహా గణపతి స్వామి వారికి గరుడ స్వామి వారికి స్వామివారికి ఆంజనేయస్వామి వారికి తులసి మాత అమ్మవారికి పూల అలంకరణ అనంతరం ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినది వచ్చిన భక్తులకి గోత్రనామాలతో ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగిందని అర్చక స్వామి అర్చక స్వామి అమృనాయక్ తెలియజేసారు.

## పట్టపగలు చైన్ స్నాచింగ్

గోపవరం. మార్చి 28. ప్రభాతవార్త.

మండలం శ్రీనివాసపురం వద్ద పట్టపగలు చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఒక మహిళ మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు సరుడును దుండగులు లాక్కొని పరారయ్యారు. ఈ ఘటన సమయంలో నలుగురు వ్యక్తులు పాల్గొన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనతో ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

### హంస వాహనంపై శ్రీరామచంద్రుని

# ముగ్ధ మనోహర రూపం

### భక్తులను ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రదర్శనలు:

ఒంటిమిట్ట మార్చి.28. ప్రభాతవార్త



ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం రాత్రి హంస వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ మూర్తులు రామోత్సవంగా ఒంటిమిట్ట పురవీ ధుల్లో సంచరించడం జరిగింది. ఈ సంద ర్భంగా అర్చకులు వివిధ రకాల నూతన వస్త్రాలతో, పుష్పాలతో, కనక భూషణములతో చూ డ ముచ్చట గొలుపు విధంగా అద్భుతంగా పల్లకిపై అలంకరించి హంస వాహనంపై కూర్చుండబెట్టారు. మంగళ వాయిద్యాల, కేరళ వాయిద్యాల, చిన్నారుల, మహిళల కోలాట నృత్య ప్రదర్శనల నడుమ గ్రామోత్సవం సాగింది. భక్తిశ్రద్ధలతో పుర ప్రజలు యధాశక్తిగా స్వామివారికి పూలు, పండ్లు ,టెంకాయ, తాంబూలం, భక్తితో సమర్పించి పూజలు అందుకున్నారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులు విశేషాలంకరణలో హంస వాహనంపైకొ లువుదీరి సంచరిస్తూ ఉండగా భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక భావనలు కద లాడుతుండగా నైనానంద పర్వంగా తన్మయత్వంలో దర్శించడం జరిగింది. భక్త జన రంజకంగా హరినామ కీర్తనలతో ఉత్సవం కొనసాగింది. కేరళ వా యిద్య, నృత్య ప్రదర్శనలు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఘనంగా వీరాంజనేయ స్వామి తిరుణాల

కలసపాడు, మార్చి 28 ప్రభాతవార్త:

మండలంలోని మహానంది పల్లె గ్రామంలో శుక్ర, శని వారాలు రెండు రోజులపాటు జరిగిన వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం బండలాగుడు పోటీలు , గుండు పందెం, కోలాటం, కులుకు భజన తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చూసేందుకు బండలాగుడు పోటీలను స్థానిక సర్పంచి శ్రీనివాసుల రెడ్డి ప్రారంభించారు తిరునాళ్లకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తండోపతండాలుగా వచ్చారు బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఒంగోలు జిల్లా అద్దంకి మండలం బల్లికురవ గ్రామానికి చెందిన ఎద్దులకు మొదటి బహుమతి 60 వేల రూపాయలను గ్రామస్తులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గుండు పందెంలో గెలిచిన వారికి 3016 ను ఇవ్వడం జరిగింది. వచ్చినటువంటి భక్తాదులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో కలసపాడు ఎస్సై సుభాన్, నాగార్జున,భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## శ్రీసీతా సమేత శ్రీరాముల పట్టాభిషేకం

వేంపల్లె: మార్చి 28 ప్రభాతవార్త

శ్రీసీతా సమేత శ్రీరాముల పట్టాభిషేకం, పుష్పయాగాన్ని ఉభయదారులు పినుపోలు సుబ్బరాయుడు కుటుంబ సభ్యులతో అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవ మూర్తులకు అభిషేకం, పట్టాభిషేక శాంతిహోమం, పుర్ణాహుతి, నివేదన, మహామంగళ హారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## పశుసంపదతో కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యం

బద్వేలు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త

బద్వేల్ పరిధిలోని చింతలపల్లి గ్రామంలో పాడి పశువుల ఆరోగ్యాన్ని కాపాడుతూ రైతులకు అండగా నిలిచే ఉద్దేశంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశుసంపద ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యమని, పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని పేర్కొన్నారు. వ్యాధులను ముందుగానే గుర్తిస్తే పశువుల ప్రాణాలను కాపాడటంతో పాటు పాల దిగుబడి పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని వివరించారు. శిబిరంలో పాల్గొన్న పశువులకు నిపుణులైన వైద్యులు డా. చంద్రశేఖర్, డా. వెంకటేశ్వరరావు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపి రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు, ఏఎంసీ డైరెక్టర్ సెత్తెం ప్రతాప్, కలసపాడు మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




